## అడల్ట్స్ ఓన్లీ కథ! A

# వెలుతురు పూలు

**వి.ఎస్**

"అమ్మమ్మా...నేను ఆ గదిలోకి వెళ్ళను. అక్కడ పడుకోను. నీ దగ్గరే పడుకుంటాను..." తెలియని భయంతో అమ్మమ్మని చుట్టుకుపోతూ అంది జానకి.

మంగమ్మ మనవరాలి తలనిమిరింది. "పిచ్చిపిల్లా... ఈరోజు నుండీ నువ్వీక అక్కడ పడుకోవాల్సిందే. ఇప్పుడు నువ్వు చిన్నపిల్లవి కాదు. అలా మారాం చేయ కూడదు. తెలిసిందా?" జానకి చెక్కిళ్ళు నిమురుతూ చెప్పింది.

"కానీ అమ్మమ్మా...ఆ గదిలో ఉన్నాయనకి పెద్ద పెద్ద మీసాలున్నాయి. అంత ఎత్తుగా, లావుగా బూచాడులా ఉన్నాడు. నాకు భయమేస్తోంది. నేను రోజూలా నీ దగ్గరే పడుకుంటానమ్మమ్మా..." మంగమ్మ చీరకొంగులో తన ముఖం దాచుకుంటూ అంది జానకి.

ఆమెకి ఏడుపొక్కటే తక్కువ. పన్నెండేళ్ళ వయసులో, ఇంకా రేకులు విప్పని పసిమొగ్గలా వున్న జానకి మీనాల్లాంటి కళ్ళు భయంతో తుళ్ళిపడ్డాయి. రెపరెపలాడుతున్న భయం ఆ పెద్దకళ్ళలో స్పష్టంగా కనబడుతోంది.

"భయమెందుకే తల్లీ! అతను బూచాడు కాదు. నీ మొగుడు. మొగుడి దగ్గర పడుకోడానికి భయమెందుకే పిచ్చిదానా...!" జానకి మేనత్త రాధమ్మ నవ్వుకుంటూ అంది.

"ఆ...ఈ కాస్సేపేలే ఈ పేచీలు, భయాలు అన్నీ.. .గదిలోకి వెళ్ళాక మనల్ని అందర్నీ మరిచిపోదూ?" ఒదిన నీత కొంటెగా జానకి వైపు చూస్తూ అంది.

"వినండర్రా అందరూ వినండి. మన నీత అనుభవం మీద చెబుతోంది. ఈవిడ గారూ అంతేగా. కార్యం నాటి రాత్రి గదిలోకి పోనని గోలగోల చేసిం ది. ఆ తర్వాత...మన కంటికి కనబడితే ఒట్టు..." రాధమ్మ మాటలకి అందరూ కిసుక్కున నవ్వుతూ నీత వైపు చూశారు.

నీతకి ఉక్రోషం వచ్చింది.

"నువ్వు మాత్రం ఏమైనా తక్కువ తిన్నావా రాధమ్మత్తా? నీ పెళ్ళప్పుడు నేనెంత చిన్నపిల్లనైనా నాకంతా గుర్తుందిలే! పెళ్లయిందాకా మాతో చింతపిక్కలు, తొక్కుడు బిళ్లలు ఆడేదానివి. కార్యమయ్యాక మాతో ఆటలే మరచిపోయి, ఎప్పుడూ గదిలో దూరి తలుపులేసుకునే దానివి...నాకు గుర్తులేదనుకున్నావా?" ఉడుక్కుంటూ అంది నీత.

"ఓసి నీ దుంపతెగ. పెద్దదాన్ని నాతోనే సరసమాడతావటే నువ్వు! ఈ పిల్లలకి చిన్నంతరం పెద్దంతరం లేకుండా పోతోంది...." రాధమ్మ నీత చెవి మెలిపెడ్తూ అంది.

జానకి బిరాగ్గా అందరి వైపూ చూసింది. జానెడు వెడల్పు ఉన్న జరీ అంచు తెల్లపట్టుచీరలో, బారెడు జడ నిండా ఉన్న మారెడు మల్లెచెండుతో జానకి అమాయకంగా...అందంగా కనబడి అందరికీ ముద్దొచ్చింది.

నీత చప్పున జానకి చెక్కిలి మీద ముద్దు పెట్టుకుంటూ "ఎంత ముద్దొస్తున్నావే జానకీ! ఈ రోజు నిన్ను మీ ఆయన వదలడులే...కొరుక్కుతింటాడు..." అంది చిలిపిగా.

"అమ్మమ్మా! ఆ అబ్బాయి నన్ను నిజంగా కొరుక్కుతింటాడా?" జానకి భయపడ్తూ అమాయకంగా అంది.


ఒక్కసారిగా కిలకిలమనే నవ్వులు ఆ గదినిండా అలలు అలలుగా వ్యాపించాయి.

"చాల్లె ఆపండి..." మంగమ్మ అందరివైపూ చూస్తూ కసిరింది.

"అదసలే భయపడి ఛస్తుంటే...మీరింకాదాన్ని భయపెడతారేం? పిల్లకి కాస్త విడమరచి చెప్పి భయాన్ని పోగొట్టక..." మంగమ్మ అక్కడున్న అమ్మలక్కలని మందలించింది.

తర్వాత జానకి వైపు తిరిగి, ఆమెను దగ్గరికి తీసుకుంది. "చూడమ్మా జానకీ...నువ్వేం భయపడకుండా, నా దగ్గర పడుకున్నట్టే వెళ్ళి అతని దగ్గర పడుకో. మీ ఆయన చాలా మంచివాడు తెలుసా? నిన్ను బాగా చూసుకుంటాడు..."

జానకి అలాగే బెదురుచూపులతో చూస్తోంది. ఈసారి మంగమ్మ కాస్త గొంతు తగ్గించి.. .రహస్యం చెబుతున్నట్టుగా చెప్పింది.



"అమ్మలూ ...నువ్వు నా దగ్గరలా అక్కడేం పేచీలు పెట్టకు. అతను చెప్పినట్టు విను. అబ్బాయి ఏం చేసినా కాదనకూడదు. అర్థమైందా?"

జానకికి అమ్మమ్మ చెబుతున్నదేదీ అర్థం కాలేదు. ఓ పక్క నిద్రవస్తోంది.

''అబ్బ...ఈ చీర బరువుగా ఉంది. జారి జారి పోతుంది. రోజులా పరికిణీ, ఓణీ వేసుకుంటాన మ్మమ్మా....''చీరని సర్దుకోలేక ఆపసోపాలు పడుతూ అంది జానకి.

''చీరనే మోయలేని సుకుమారివి. కాస్సేపట్లో మీ ఆయన్ని ఎలా మోస్తావే తల్లీ...'' సీత కొంటెగా అంది.

మళ్ళీ అల్లరినవ్వులు జానకిని చుట్టుముట్టాయి. అయో మయంగా అందరివైపు చూసింది. ''ఈ రోజెం దుకూ...వీళ్ళు కొత్తకొత్తగా మాట్లాడుతున్నారు?'' అను కుంది అమాయకంగా!

జానకి పరిస్థితి గందరగోళంగా తయారైంది. రోజూ అమ్మమ్మ పక్కలో హాయిగా కథలు..కబుర్లు వింటూ పడు కునే తనని ఈ రోజు నుంచీ ఆ కొత్తమనిషి దగ్గర పడుకో మంటున్నారు. ఇంకేమిటో వింత వింతగా మాట్లాడుతు న్నారు.

జానకికి ఏడుపొచ్చింది.

★★★

''అమ్మమ్మా....''

జానకమ్మ ఉలిక్కిపడి చూసింది.

''ఏంటి అమ్మమ్మా కూర్చునే నిద్రపోతున్నావా?'' మనవ రాలి పలకరింపుతో ఈ లోకంలోకి వచ్చింది.

ఏనాటిదో....అరవై ఏళ్ళ నాటి అనుభవాన్ని...అప్పటి తెలిసీ తెలియని అమాయకత్వపుఅలజడిని....నెమరువే సుకుంటున్న జానకమ్మ తేరుకుని మనవరాలివైపు చూసింది.

''నిద్రవస్తే వెళ్ళి పడుకో అమ్మమ్మా...'' మనోజ్ఞ మల్లె పూలు మాలకడ్తూ పక్కనే కూర్చుని ఉంది.

''అబ్బే...నిద్రకాదు మనూ...ఏదో గుర్తొస్తేనూ...'' మధ్యలోనే ఆపింది జానకమ్మ.

''అప్పుడే పది దాటింది అమ్మమ్మా...వెళ్ళి పడుకో రాదూ...'' మనోజ్ఞ చకచకా మాలకడ్తూ అంది.

''ఫర్వాలేదులే...నువ్వు తెల్లచీర కట్టుకుని గదిలోకి వెళ్లడం చూసి, అప్పుడెళ్ళి పడు కుంటాను. తెల్లచీరలో నా మనవరాలు ఎంత చక్కగా ఉన్నదీ నా కళ్ళారా చూసుకో వద్దూ? శోభనపు పెళ్ళికూతుర్ని కళ్ళనిండుగా చూసే వెళ్తాను....'' జానకమ్మ గోడకి చేర గిలబడి కూర్చుంటూ చెప్పింది.

మనోజ్ఞ తలెత్తి జానకమ్మ వైపు చూసి నవ్వింది.

''నీ ఇష్టం...'' మాలకట్టడం ముగించి అక్కడనుండీ లేచింది.

జానకమ్మ నిశ్శబ్ధంగా అప్పటికీ- ఇప్పటికీ స్పష్టంగా కనబడుతూన్న వ్యత్యాసాన్ని చూస్తోంది. ఒక మహత్తర అనుభవానికి, ఎలాంటి భయమూ లేకుండా, ఉల్లాసంగా స్వాగతగీతిక నాలపిస్తోన్న మనవరాలి ఉత్సాహాన్ని చూస్తోంది.

ఆ సాయంత్రం మనోజ్ఞ తనే స్వయంగా గదిని తన అభిరుచి మేరకు చక్కగా నీట్‌గా సర్దింది. తను ఇష్టపడి కొనుక్కున్న తెల్లని పువ్వుల దుప్పటిని డబుల్ కాట్స్ మీద పర చింది. టీపాయ్ మీద స్వీట్సు, పళ్ళు అమర్చింది. ఫ్లాస్కులో పాలుపోసి టేబుల్ మీద పెట్టింది. మధ్యమధ్యలో కొత్త పెళ్ళికొడుకుతో మాట్లాడుతూనే ఇవన్నీ చేసింది. మల్లె పూలు కూడా తనే స్వయంగా మాలకట్టుకుంది. కొన్ని విడిపూలని దోసిలినిండా తీసుకుని గదిలో టీపాయ్ మీద ఉన్న పళ్ళెంలో పోసింది.

మనవరాలి చర్యలు జానకమ్మకి ఆశ్చర్యంగానూ, అపురూపంగానూ ఉన్నాయి. తన చేతుల్లో పెరిగిన పిల్ల...పదహారు కళలతో ఎదిగి, చక్కని వ్యక్తిత్వాన్ని సంతరించు కుని...ఎంత స్వతంత్రంగా హుందాగా వ్యవహరిస్తోంది!

సర్దటం అంతా అయిపోయింది కాబోలు...మనోజ్ఞ స్నానానికి బయలుదేరింది.

''మనూ! ఈరోజు కూడా ఆ పాడు నైటీనో, పంజాబీ డ్రెస్సో వేసుకోక, ఎంచక్కా తెల్ల చీర కట్టుకోవే అమ్మలూ...'' అంది జానకమ్మ.

బాత్రూమ్‌వైపు నడవబోయిన మనోజ్ఞ జానకమ్మ మాటలకి వెనక్కి తిరిగిచూసింది. ఏమ నుకుందో ఏమో...నవ్వుకుంటూ ఆవిడ దగ్గరికి వచ్చింది. కొంచెం వంగి, చెవిలో రహస్యం చెబుతున్నట్టుగా అంది. ''చీరైనా, నైటీ అయినా, పంజాబీ డ్రెస్ అయినా అది మన ఒంటిమీద ఎంతసేపు ఉంటుందంటావు?''

జానకమ్మ నోరు తెరచుకుని మనవరాలివైపు చూసింది. ఆ కళ్ళల్లో చిందులేస్తున్న చిలి పిదనాన్ని చూసింది.

ఏదో అనబోతున్న జానకమ్మ బుగ్గమీద చిటికేసి ''నీ మాట ఎందుకు కాదనాలి? అలాగే చీర కట్టుకుంటాలే...'' నవ్వుకుంటూ బాత్రూమ్‌లోకి వెళ్లి తలుపేసుకుంది మనోజ్ఞ!

జానకమ్మ ఇంకా అలా నోరు తెరచుకుని చూస్తూ ఉండిపోయింది.

ఔరా... అప్పటికీ ఇప్పటికీ ఎంత వ్యత్యాసం. కాలం ఆడపిల్ల జీవితంలో ఎంత మార్పు తెచ్చింది? తను ఆనాడు గదిలోకి వెళ్లటానికి భయపడింది. ఏడ్చింది. కానీ తన మనవ రాలు చాలా ఇష్టంగా... ఉల్లాసంగా వెళ్ళబోతోంది.

ఈ మార్పు ఎంత బావుంది!

ఎంత అంటే..తనూ ఈ కాలంలో పుట్టి ఉంటే ఎంత బావుండేది... అని అనుకునేంత!

టైము పదకొండు దాటినట్టుంది. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ఎలాంటి అలికిడీ లేదు. పెళ్లి పనుల అలసట ఇంకా తీరని అమ్మాయి తండ్రి ఎప్పుడో గంటక్రితమే పడుకు న్నాడు. తన కూతురు కూడా వంటింట్లో పని గబగబా ముగించుకుని నడుంవాల్చింది. మనవడు శెలవు లేదంటూ సాయంత్రమే పెట్టె బేడా సర్దుకుని వెళ్లిపోయాడు.

ఇక మిగిలింది కొత్త పెళ్లికూతురు, పెళ్లికొడుకు! పెళ్లికొచ్చిన బంధువులంతా పెళ్ళ యిన తెల్లారే కొంతమంది, సాయంత్రానికి అంతా వెళ్లిపోయారు. ఇదివరకులా పెళ్లిపే

---

**భా**ర్యాభర్తలు ఒకరి ఇష్టాన్ని మరొకరికి తెలియజేసే పద్ధతి ప్రత్యక్షంగా కంటే పరో క్షంగా ఉంటేనే మంచిదంటున్నారు అమెరికాకి చెందిన సెక్స్ స్పెషలిస్ట్‌లు.

## ఇష్టాన్ని తెలియజేసే పద్ధతి...



మీరు వారి నుంచి ఏమి ఆశి స్తారో అది వారికి మీరు మొదట అందించి, తర్వాత 'నీ నుంచి నేను కూడా ఇదే ఆశిస్తున్నాను' అని చెప్పడం మంచి ఫలితాలనిస్తుందని వారంటున్నారు. పార్టీకి లేదా సాయంత్రం షికారుకెళ్ళేటప్పుడు వారిని ఫలానా డ్రస్ ధరించమని చెప్పడంకన్నా, మీకిష్టమైన డ్రెస్, ఫెర్‌ఫ్యూమ్ దగ్గర్నుంచీ వారు స్నానం చేసి వచ్చేసరికి సిద్ధంగా ఉంచి పరోక్షంగా సూచించడమే బెటర్ అంటున్నారు.

మరీ 'చెప్పక' తప్పనిసరి పరిస్థితి వస్తే 'ఇలా చెయ్యి' అని కాక 'నువ్వు ఇలా చేస్తే నాకు చాలా ఇష్టం' అని చెప్పడం వల్ల వాళ్ళు అలా చెయ్యడానికి ఎక్కువ అవకాశం ఉంటుందిట. వారినుంచి సహాయం ఆశించే సందర్భాలలో డిమాండ్ చెయ్యడం కన్నా 'నాకోసం ఈ పని చేసిపెట్టవూ?' అని కోరితే ఎంత కష్టమైనా సరే పార్టనర్ కోసం వారాపని చేసి తీరుతారట. భార్యాభర్తల మధ్య ఎంత 'ఇంటిమసీ' వున్నా ఇష్టాలని తెలియజేసే సమ యాల్లో ఇలా కనీస మర్యాదలు పాటిస్తే అవతలివాళ్ళు 'ఇగో' ఫీలవకుండా వారి ఇష్టప్రకారం నడుచు కునే అవకాశం ఉంటుంది కదూ!

**-ఎ. మురళీకృష్ణ**

రంబాలకి సకుటుంబ సపరివార సమేతంగా తరలివచ్చి, పెళ్లి దగ్గర నుండీ పదహారు రోజుల పండగదాకా వుండిపోవడానికి ఇప్పుడెవరికీ తీరికలు లేవు. భరించడానికి ఇవతలి వాళ్ళకి ఓపికలూ లేవు. పెళ్ళిళ్ళకి వచ్చి హాజరు వేయించుకుని, తిరిగి అదేరోజు వెళ్లిపోతున్నారు. అందుకే అప్పట్లోలా శోభనానికి ఆర్భాటాలు...హడావిడిలు లేవు. నాటు సంభాషణలు, మోటు సరసాలు లేవు. అమ్మలక్కల సందడి అంతకంటే లేదు.

అయినా ఇప్పుడు శోభనం గదిలోకి వెళ్ళబోయే అమ్మాయికి ఏదీ వివరించి చెప్పక్కర్లేదు. అనవసర సిగ్గులు-బిడియాలు ఇప్పటి అమ్మాయిలు ఒలికించడంలేదు. చాలా మామూలుగా, నిరాడంబరంగా, సహజంగా జరగాల్సిన కార్యక్రమంలా జరిగిపోతోంది.

మరి అప్పుడో...?

పెళ్లంటే ఏవిటో తెలియకుండానే ఒకింటికి కోడలవడం, తొలి రాత్రంటే ఏవిటో అర్థం అయ్యేలోపే తల్లులవటం, జీవితం అంటే ఏవిటో తెలిసే లోపలే... అది కాస్తా ముగిసిపోవడం, ముప్ఫయి ఏళ్లకే ముసలివాళ్లవడం...అదీ ఒకప్పటి ఆడదాని పరిస్థితి.

మరి ఇప్పుడూ...?

ఆడపిల్లలు చదువుకుంటున్నారు. ఆర్థికంగా స్వతంత్రులవుతున్నారు. ఇదివరకులా మగాడి చెప్పుకింద తేలులా అణిగిమణిగి పడి ఉండడంలేదు. తమకు కావాల్సిందేవిటో స్పష్టంగా తెలుసుకుంటున్నారు. భర్తతో సరిపడకపోతే తెగతెంపులు చేసుకోవడానికి కూడా సిద్ధపడుతున్నారు. అందుకే మగాడు తన నిరంకుశత్వాన్ని, ఇగోని తగ్గించుకుంటున్నాడు. ఒక్కో మెట్టే దిగివస్తున్నాడు. భార్య వ్యక్తిత్వాన్ని గౌరవించక, మన్నించక తప్పదని తెలుసుకుంటున్నాడు.

కాలం కనికరించి, ఇన్నాళ్ళకి స్త్రీకి కొన్ని అవకాశాలనిచ్చింది. ఈ అవకాశాన్ని ప్రతీ స్త్రీ సద్వినియోగం చేసుకోవాలి. మొన్న మొన్నటిదాకా, కేవలం వంటింటికి, పడకటింటికీ అంకితమై పోయిన స్త్రీ, ఇప్పుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తోంది. మగవాళ్లతో సమానంగా ముందుకు దూసుకువెళ్తోంది.

అప్పటికీ... ఇప్పటికీ ఎంత మార్పు!

''ఏంటి అమ్మమ్మా...ఈ రోజు తెగ ఆలోచిస్తున్నావు? నీ ఫస్ట్‌నైట్ గుర్తుకొస్తోందా?'' మనోజ్ఞ చిలిపిగా ప్రశ్నించింది.

''భడవకానా! నాతోనంటే నీ పరాచికాలు?'' స్నానం చేసి వచ్చి చీరకట్టుకుంటున్న మనవరాలిని ఆనందంగా చూస్తూ అంది జానకమ్మ!

గులాబీ రంగు పూలతో ఎంబ్రాయిడరీ చేసిన తెల్లని కాటన్‌చీర, మనోజ్ఞ శరీరపురంగుతో పోటీపడుతోంది. ఒంపుల్ని సొంపుల్ని చుడుతూ, ఆమె శరీరం మీద ఆ చీర చక్కగా అమరింది.

''చీర చాలా బావుందే పిల్లా....'' కళ్ళజోడులోంచి మనవరాలిని పరిశీలనగా చూస్తూ అంది.

''మనూ; మీ ఆయనతో మాట్లాడానికి నీకు భయం వెయ్యదా?'' మెల్లగా అడిగింది జానకమ్మ.

మనోజ్ఞ ఫక్కున నవ్వింది.

''భలేదానివి అమ్మమ్మా...ఆయనేమన్నా పెద్దపులా? నాకెందుకూ భయం?''

జానకమ్మ మాట్లాడలేదు. కళ్ళముందు ఎప్పటివో దృశ్యాలు లీలగా మెదిలాయి.

''అమ్మమ్మా! ఇక చాలుగానీ...వెళ్ళి పడుకో. నీకివాళ నిద్ర రావడం లేదా ఏంటి?''

''నాకేం నిద్రరావటం లేదులే..నిన్ను గదిలోకి పంపించి వెళ్తాను...'' మనోజ్ఞ జడ సవరిస్తూ చెప్పింది జానకమ్మ.

మనోజ్ఞ కిలకిలా నవ్వింది.

''వ్వాట్? నువ్వు నన్ను గదిలోకి పంపిస్తావా? ఎందుకు? నేను వెళ్ళలేనా? వాట్ ఎ జోక్...నన్నెవరూ పంపక్కరలేదు. నేనే వెళ్తాను. నీకాశ్రమ అవసరంలేదు అమ్మమ్మా...'' మనోజ్ఞ ఇంకా నవ్వుతూనే అంది.

''సరేలే తల్లీ...నువ్వే వెళ్దువు గాన్లే... ఇవిగో పూలు పెట్టుకోలేదేం?'' జానకమ్మ మనవరాలికి పూలు అందించింది.

అందుకుని జడలో తురుముకుంది మనోజ్ఞ. లైట్‌గా పౌడర్ రాసుకుని బొట్టుపెట్టుకుంది. ఐదు నిమిషాల్లో అలంకరణ ముగిసింది.

జానకమ్మ మనవరాలిని మరోసారి నిశితంగా పరిశీలించి చూసింది. భారమైన పూలజడలేదు. ఒంటినిండా మోయలేనన్ని నగలు లేవు. బరువైన పట్టుచీరలేదు.

పాలమీగడలా మెరిసిపోతున్న తెల్లని మెత్తని కాటన్ చీర, మెడలో కొత్తగా మెరుస్తున్న మంగళసూత్రాలతో, పచ్చనిపాదాల మీద తళతళలాడుతున్న మెట్టెలతో...కళకళలాడుతూ కనబడుతున్న మనోజ్ఞ అపురూపంగా చూస్తోంది.

''ఓకే అమ్మమ్మా...గుడ్‌నైట్...'' అక్కడనుంచీ వెళ్లబోతూ జానకమ్మ వైపుచూసిన మనోజ్ఞ....వెనక్కి తిరిగి వచ్చింది.

''ఇందాకటినుంచి చూస్తున్నాను. ఎందుకలా చూస్తున్నావు నన్ను?'' అమ్మమ్మని నిలదీసినట్టుగా ప్రశ్నించింది.

జానకమ్మ నవ్వింది.

''ఏవీలేదే మనవరాలా? మీ నాన్న నీకు తగ్గవాడే ఎంచి పెట్టాడే అని చూస్తున్నాను. ఈవేళ అంత మనోజ్ఞంగా ఉన్నావు మరి...'' మనోజ్ఞని మురిపెంగా చూస్తూ చెప్పింది.

''అవునా...'' నవ్వుకుంటూ వెళ్లబోయిన మనోజ్ఞ, కిందికి వంగి, ''చీరకట్టుకోమన్నావు కదా, కట్టుకున్నాను. ఇంతకీ ఎలా ఉన్నా నీచీరలో...'' అనడిగింది అల్లరిగా!

జానకమ్మ నవ్వింది. ఆప్యాయంగా మనవరాలి చెంపలు నిమిరింది. ప్రేమగా నుదుటిమీద ముద్దు పెట్టుకుంది. అప్పుడు చెప్పిందిలా...

''రాజేష్‌కి రంభలా ఉన్నావు?''

''ఫెంటాస్టిక్ అమ్మమ్మా...ఎంత పొయెటిక్‌గా చెప్పావు? మా ఆయనపేరు కూడా బాగా గుర్తుపెట్టుకున్నావే నువ్వు.. సో నైసాఫ్ యూ...ఇక వెళ్తాను. అవతల నా ప్రాణేశ్వరుడు ఎదురుచూస్తూ ఉంటాడు''

''ఇంత ఆలస్యంగానా వెళ్ళేది? ఇంకాస్త ముందు వెళ్లకూడదు?'' జానకమ్మ సున్నితంగా మందలిస్తూ అంది.

''నీకు తెలియదులే అమ్మమ్మా....ఫస్ట్‌నైట్‌న వాళ్లని ఆ మాత్రం వెయిటింగ్‌లో పెట్టాలి...లెట్‌హిమ్ వెయిట్ ఫర్‌మి...'' చెబుతూనే గదివైపుగా అడుగులేసింది మనోజ్ఞ.

గదిలోకి వెళ్లి తలుపులు మూయబోతూ, ఒక్క క్షణం జానకమ్మ వైపు చూసి నవ్వి, తలుపు మూసి గడియ పెట్టుకుంది.

జానకమ్మకి ముచ్చటేసింది.

బలవంతంగా బలిపశువులా పదిమంది కలిసి గదిలోకి నెట్టి బైటగొళ్ళెం వెయ్యలేదు. తనంతట తానుగా ఇష్టంగా నవ్వుకుంటూ వెళ్లింది. తన తొలిరాత్రికి, మనవరాలి తొలిరాత్రికి ఎంత తేడా! ఎంత మార్పు!

ఆ తేడా బావుంది. ఆ మార్పు చూడముచ్చటగా ఉంది. అలాంటి కొన్ని మంచి మార్పులు స్త్రీ జీవితంలో ప్రవేశించాయి. ఇంకా అలాంటి మంచి మార్పులు చాలా చాలా రావాలి. వస్తాయి కూడా! ఆ నమ్మకం తనకి తన మనవరాలిని చూస్తే కలుగుతుంది. మగవాడి దౌర్జన్యాన్ని, అహంకారాన్ని ఎదిరించి నిలిచే తెగువ, ఆత్మ విశ్వాసం ఈ తరం స్త్రీకి పుష్కలంగా ఉన్నాయి. తనకు కావలసినది తను సాధించుకోగలదు. ఎవరిమీదా ఆధారపడకుండా తన కాళ్ళమీద తను నిలబడగలదు.

ఈ మార్పు, ఈనాటి స్త్రీ కున్న ధీమా, ఆత్మవిశ్వాసం... భార్యాభర్తల మధ్య అవగాహనని పెంచి, పచ్చని సంసారానికి బాటలు వేయాలి. స్త్రీ జీవితంలో తరతరాలుగా పేరుకున్న చీకట్లని చీల్చుకుని ఒక వేకువ ఉదయించాలి! ఆ వేకువ తోటలో వెలుతురు పూలు పూయాలి. వేయి వసంతాలు వెల్లువలా విరబూయాలి!

మూసిన తలుపుల వైపే చూస్తూ ఆలోచనల్లోంచి మెల్లగా నిద్రలోకి జారుకుంది జానకమ్మ!

★

